# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 18 నవంబరు, 2025 | పేజీలు : 06


## ఇందిరమ్మ ఇండ్లతో సొంతింటి కల నెరవేరుతుంది

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**ప్రజాపక్షం / నల్లబెల్లి(నర్సంపేట) :** ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని నర్సంపేట ఎంఎల్ఎ దొంతి మాధవరెడ్డి అన్నారు. నల్లబెల్లి మండలం రామతీర్థం గ్రామంలో సట్ల ఐలమ్మ అనే లబ్ధిదారులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేయగా గృహప్రవేశానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి,లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ నియోజకవర్గంలో 3750 ఇండ్లు మంజూరు అయ్యాయని. పనులు వివిధ దశలలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# కమ్యూనిస్టులే పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చాడా వెంకట రెడ్డి



**ప్రజాపక్షం/సిద్దిపేట/కోహెడ:** కమ్యూనిస్టులే పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యమ్నయం అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కా.చాడ వెంకట రెడ్డి,రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావులు అన్నారు.సిపిఐ పార్టీ వందేళ్ళ ముగింపు ఉత్సవాల్లో భాగంగా డిసెంబర్ 26న ఛలో ఖమ్మం బహిరంగ సభ సంధర్భంగా జోడేఘాట్‌లో ప్రారంభమైన ప్రచార జాత సోమవారం సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రానికి చేరుకున్న సంధర్భంగా ముఖ్య అథితిగా హజరై వారు హజరై మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడి వ్యవస్థతకు వ్యవతిరేక పవనాలు వీస్తున్నాయని దానికి ప్రత్యమ్నయంగా కమ్యూనిస్టులు నిలబడుతున్నారని అన్నారు.భాతర దేశంలో రానున్న కాలంలో మతోన్మాద పెట్టుబడి వ్యవస్థతకు కాలం చెల్లనుందని అన్నారు.భారత దేవానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పోరాడిన చరిత్ర సిపిఐ అని ఈ గడ్డపై వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని ఈ ప్రస్థానంలో అనేక పోరాటాలు,ఉద్యమాలు,నిర్మించినటువంటి పార్టీగా సిపిఐ ప్రజల హృదయాలలో నిలిచిపోయిందని అన్నారు.స్వాతంత్ర్యం అనంతరం అంతరాలు లేని సమాజం కోసం భూ సంస్కరణలు అమలు కోసం పీడిత తాడిత ప్రజలకు అండగా వెట్టిచాకిరి విముక్తికై బానిసత్వానికి భూస్వామ్య వ్యవస్థకు వ్యవతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి రజాకార్లను తరిమి కొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని దున్నే వానిదే భూమి నినాదంతో దొరల గడీలను బద్దలే కొట్టి పేదవాడికి భూములు పంచిన చరిత్ర సిపిఐదని అన్నారు.అధికారం లేకున్న పేద ప్రజల పక్షాన నిలబడి వారి హక్కుల పరిష్కారం కోసం సిపిఐ కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్,డిహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్,ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహ,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి,సహాయ కార్యదర్శి రెహమాన్,ప్రజానాట్యమండలి సహాయ కార్యర్శి కన్నం లక్ష్మీ నారాయణ,సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్,రాష్ట్ర సమితి సభ్యులు శంకర్,జిల్లా సహాయ కార్యాదర్శి గడిపె మల్లేష్,పోతిరెడ్డి వెంకట్ రెడ్డి కొమ్ముల భాస్కర్,మండల కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్,జాగిరు సత్యనారాయణ,ఎల్లయ్య,బోనగిరి రూపేష్,సంగెం మధు,అంతయ్య,పార్టీ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మన్ననలు పొందే విధంగా
# ఇండియన్ బ్యాంకు పని చేయాలి



### కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం మంజూరు నగర్ లో ఇండియన్ బ్యాంక్ భూపాలపల్లి నూతన శాఖను కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖాతాదారులకు జిల్లా ప్రజలకు ఆధునిక, సమగ్ర బ్యాంకింగ్ సేవలను అందించాలనే లక్ష్యంతో, ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన ఇండియా బ్యాంక్ జిల్లాలో నూతన శాఖను ప్రారంభించినట్లు తెలిపారు. ఇండియా బ్యాంక్ శాఖను ఏర్పాటు చేయడం వలన వ్యాపారులకు, రైతులకు, సాధారణ ప్రజలకు ఆర్థిక కార్యకలాపాలు నిర్వహణకు సౌలభ్యత కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన రుణాలు, సబ్సిడీలు ఇతర ప్రాధాన్యత రంగాలకు బ్యాంకింగ్ సేవలను ప్రజలకు సులభంగా అందించి సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. బ్యాంక్ సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం తిరుపతి, ఫీల్డ్ జనరల్ మేనేజర్ ప్రాణేష్ కుమార్, డిప్యూటీ జోనల్ మేనేజర్ కేశవరావు, జోనల్ మేనేజర్ సుధాకర్ రావు,బ్యాంక్ మేనేజర్ ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పేలుడు నేపథ్యంలో హై అలర్ట్

### ఓరుగల్లు కోటలో పోలీసుల రెక్కీ...

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల జరిగిన భారీ పేలుడు ఘటన నేపథ్యంలో అప్రమత్తమైన భద్రతా సంస్థలు, ముఖ్యంగా హైదరాబాద్ నుండి వచ్చిన పోలీసులు చారిత్రక నగరమైన ఓరుగల్లు కోటలోని ప్రధాన పర్యాటక, ఆధ్మాత్మిక కేంద్రాలపై రెక్కీ నిర్వహించారు. ఈ ఘటనల పర్యవసానంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు హైదరాబాద్ నుండి 25 మంది ప్రత్యేక పోలీస్ బృందం ఓరుగల్లుకు చేరుకున్నారు. వీరు ముఖ్యంగా వరంగల్ కోట, వేయి స్తంభాల ఆలయం సహా అనేక దేవాలయాల వద్ద భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, భౌగోళిక పరిస్థితులను పసిగట్టే పనిలో నిమగ్రమయ్యారు.

**పురావస్తు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి...**

కేంద్ర పురావస్తు పర్యవేక్షణలో ఉన్న చారిత్రక స్తలాలు, నిర్మాణాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఏకశిలగుట్ట, ఖుష్ మహల్, స్వయంభు దేవాలయాల మధ్య ఉన్న పురాతన కళాఖండాలు, కళాతోరణాలను క్షుణ్ణంగా పర్యవేక్షించి, వాటి రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసుకున్నారు. ఈ రెక్కీ బృందానికి కేంద్ర పురావస్తు శాఖ ఖిలా వరంగల్ కోఆర్డినేటర్ శ్రీకాంత్, సిబ్బంది సహకారం అందించారు. కాకతీయుల వైభవాన్ని వివరించిన గైడ్ పోలీస్ బృందానికి పర్యాటక శాఖ నియమించిన గౌడ్ రవియాదవ్ తోడుగా ఉండి కాకతీయుల ఘనమైన చరిత్రను, పాలనావైభవాన్ని వివరంగా తెలియజేశారు. కోటలు, ఆలయాల నిర్మాణంలో కాకతీయుల శిల్పకళా నైపుణ్యాన్ని ఆనాటి వైభవాన్ని ప్రతిబింబించే శిల్పాలను చూపిస్తూ గైడ్ వారికి పూర్తి సమాచారం అందించారు. దేశవ్యాప్తంగా సున్నితమైన ప్రాంతాలు, పర్యాటక కేంద్రాలపై భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా ఈ ముందస్తు తనిఖీలు, రెక్కీ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్ పోలీస్ బృందం ఈ ప్రాంతంలోని భద్రతా లోపాలను, ముప్పు కలిగే అవకాశాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై తమ నివేదికను ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలిసింది.



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**ప్రజాపక్షం/ఖానాపూర్:** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బుధరావుపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర రైతు మిత్ర పొదుపు, మార్కెటింగ్ పరస్పర సహకార సంఘం పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రైతుల సౌకర్యార్థం మండల పరస్పర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగన్ మోహన్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, శ్రీ వెంకటేశ్వర పరస్పర సంఘం అధ్యక్షులు బిక్కి మురళి, ఉపాధ్యక్షులు ఖాదర్ పాషా, కమిటీ ఇన్‌చార్జి సభ్యులు పొడుపుగంటి మధు, పల్ప రమేష్, షేక్ సర్దార్, బండి ప్రభాకర్, కోడి శ్రీశైలం, కోడి శ్రీను, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పరిటాల రామారావు, షేక్ యాకూబ్ పాషా, పులిగిల్ల నాగరాజు, నారగోని సమ్మయ్య, పల్ప ప్రశాంత్, నందగిరి రజినీకాంత్, ఆకారపు శ్రీను, మోడెం ఎల్లాగౌడ్, లాల్ పాషా, ఉపేందర్, గిరగాని నర్సయ్య, పసునూరి వెంకటేశ్వర్లు, సింగు శ్రీనివాస్, బొల్లం హరీష్, మామూనూరి శ్రీశైలం, ఓర్సు యాకాంతం, బత్తిని కృష్ణ, బత్తిని శ్రీనివాస్, పసునూరి సోమయ్య, భూతం ఎల్లయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

**పిఏసిఎస్ ఆధ్వర్యంలో...**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఖానాపూర్ ఆధ్వర్యంలో పిపిసి రంగాపూర్, పిపిసి కొత్తూరు, పిపిసి రాగంపేట, మనుబోతులగడ్డ సమిష్టి సంఘం మనుబోతుల గడ్డ పిపిసి అశోక్‌నగర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసి నర్సంపేట చైర్మన్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి నర్సంపేట వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, మాజీ జడ్పీటిసి ఎడ్ల జగన్ మోహన్‌రెడ్డి, సిఈఓ చందన, ఏఈఓ ముస్తఫా, రైతులు సంఘ సభ్యులు, హమాలీలు పాల్గొన్నారు.

## నిరుపేదల కంటి వెలుగు ఇందిరమ్మ ఇల్లు

**ప్రజాపక్షం/నెక్కొండ:** మండలంలోని సూరిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సొలైటి జయమ్మ విజయ్ కొత్తగా నిర్మించిన ఇంటికి గృహ ప్రవేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదల జీవితాల్లో నమ్మకం నింపుతున్నాయని, ప్రతి అర్హుడి సొంతింటి కల నెరవేరేలా కృషి జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు బక్కి అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, కోశాధికారి కొల్లు వెంకట సుబ్బారెడ్డి, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జీవన గమనాన్ని మార్చుతున్న పౌర గ్రంథాలయాలు

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మానవ జీవన గమనాన్ని మార్చుతున్న పౌర గ్రంథాలయాలు అంచలంచలుగా మారుస్తాయని కవి, రచయిత రిటైర్డ్ జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్ అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయాల ఆవశ్యకత అనే అంశం మీద సెమినార్, కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ ఒక పుస్తకం ఒక వ్యక్తి జీవితాన్ని మారిస్తే, ఒక గ్రంథాలయం ఒక తరాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. అలాగే మానవుని విలక్షణమైన మేధా సంపద ప్రతిభావంతుల ప్రజ్ఞా పాండిత్యాలు అంతరించిపోకుండా కాపాడుతు ,జీవన గమనాన్ని గ్రంథాలయాలు మారుస్తున్నాయని అన్నారు. వివేకార్జన కొరకు, విజ్ఞాన తృష్ణతో జ్ఞానపిపాసతో మేధావులే కాకుండా సామాన్యులు కూడా నిత్యం ఎందరో గ్రంథాలయంలో అడుగు పెడుతున్నారు. కావున పౌర గ్రంథాలయాలుకుంటుపడితే ప్రజాస్వామ్యం పౌరులు దీర్ఘకాలం లో తగిన మూల్యం చెల్లించవలసి ఉంటుంది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లైబ్రేరియన్ గూడ నరేందర్, సీనియర్ పాఠకులు టీవీ రామ నరసయ్య, గ్రంథపాలకులు జి విజేందర్, సిహెచ్ రవి ,రుద్రారపు వీరేందర్ ,బి భూలక్ష్మి ,బి యాదమ్మ గ్రంథాలయ పాఠకులు ఉపేందర్ రెడ్డి, శారద, కవిత ,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## మంగళవారిపేట సబ్‌సెంటర్‌ను సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

**ప్రజాపక్షం/ఖానాపూర్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారిపేట సబ్ సెంటర్‌ను డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్ సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సబ్ సెంటర్లలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మాతా శిశు సంరక్షణ, గర్భిణీ స్త్రీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ, వ్యాధి నిరోధక టీకాలు ఎన్‌సిడి స్క్రీనింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమమైన సాన్స్ అనే ప్రోగ్రాం గురించి వివరించారు. సాన్స్ అంటే సామాజిక, నిమోనియాను విజయవంతంగా తటస్థీకరించే చర్య ఇది భారతదేశంలో ఐదేళ్లలోపు పిల్లలలో నిమోనియా వలన కలిగే అనారోగ్యం, మరణాలను తగ్గించడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ



శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఒక కార్యక్రమమని, ఈ ప్రచారం ద్వారా నిమోనియా లక్షణాలు నివారణ చర్యలు, టీకాలు, శీఘ్ర చికిత్స, అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. ముఖ్య లక్ష్యం ఏమిటంటే నిమోనియా వలన ఐదేళ్లలోపు పిల్లల మరణాలు తగ్గించడం అన్నారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, దామోదర్ రెడ్డి, దేవిక, ఫార్మసి ఆఫీసర్ శ్రీనివాస చారి, రమా, సునీత, సుజాత, రఫీనా, తదితరులు పాల్గొన్నారు.

## మై జిడబ్ల్యూఎంసి ఆప్ ద్వారా ఫిర్యాదులు చేసేలా అవగాహన కల్పించండి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** మై జిడబ్ల్యూఎంసి ఆప్ ద్వారా ఫిర్యాదులు చేసేలా నగర ప్రజల్లో అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలోని 18, 19వ డివిజన్‌లలో ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లుగా ఫిర్యాదులు వచ్చాయని టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి అందుబాటులో ఉన్న ఖాళీ స్థలం చుట్టు కంచె వేయాలని ఒక వేళ ఎవరైనా అభ్యంతరాలు వ్యక్తం చేస్తే అట్టి మండల పరిధిలో గల తహసీల్దారుకు ఫిర్యాదు చేయాలని సూచించాలని, మై జి డబ్ల్యూఎంసి ఆప్ గురించి ప్రజల్లో చైతన్యం కలిగించాలని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే గ్రీవెన్స్‌కు వచ్చి ఫిర్యాదు చేయకుండా ఉండాలంటే ఈ ఆప్‌లో ఫిర్యాదు చేసేలా నగర




వాసులకు అవగాహన కలిగించేలా అధికారులు వార్డు ఆఫీసర్లు సిబ్బంది కృషి చేయాలని వివిధ అభివృద్ధి పనులకు చెందిన డాక్యుమెంట్స్ తదితరాల పత్రాల కదలికతో పాటు బిల్లుల చెల్లింపులు సంబంధిత ఫైల్స్ అకౌంట్స్ వరకు చేరే ప్రక్రియ జీఐఎస్ ద్వారా నమోదు జరగాలని దీనివలన భవిష్యత్తులో ఫైల్ కదలికలు సులభంగా చూడవచ్చని ఇప్పటి వరకు బకాయి పడి ఉన్న ఆస్తి నల్ల పన్నుల మొత్తాన్ని చెల్లించేలా చూడాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఎస్ఈ సత్యనారాయణ, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, సిహెచ్ఓ రమేష్, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్, రామకృష్ణ, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న విద్యాశంకర భారతీ స్వామి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని సోమవారం ఉదయం జగద్గురు శంకరాచార్య పుష్పగిరి మహాసంస్థాన పీఠాధీశ్వరులు, పరమహంస పరివ్రాజకులు జగద్గురు శ్రీశ్రీశ్రీ మదభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామి సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ స్నపన మండపంలో శ్రీశ్రీశ్రీ మదభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామి భక్తులను ఉద్దేశించి తమ అనుగ్రహ భాషణం తెలిపారు. పవిత్ర కార్తీక మాసం సోమవారం రోజున శ్రీ భద్రకాళి సమేత భద్రేశ్వర స్వామిలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం, అభిషేకాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భద్రకాళి శేషు, అర్చకులు, వేద పండితులు, సిబ్బంది, అనేక మంది భక్తులు పాల్గొన్నారు. సాయంకాలం కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా అనేక మంది మహిళలు దీపోత్సవం నిర్వహించారు. దేవాలయమును సందర్శించిన నారీమణులకు వాయినములు అందజేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## అయ్యప్ప స్వాముల కార్తీక సోమవారం పూజలు

**ప్రజాపక్షం/ఖానాపూర్:** కార్తీక మాస చివరి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని ధర్మరావుపేట శివరామ క్షేత్రంలో ఉదయం 6 గంటల నుండి అర్చన అభిషేకాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో మొదలై అయ్యప్ప స్వాములు అయ్యప్ప పూజా ఘనంగా నిర్వహించారు. తదుపరి కార్తీకమాస వనభోజనాల కార్యక్రమంలో భాగంగా స్వాములకు దీక్ష పెట్టడం జరిగింది. అదేవిధంగా ధర్మారావుపేట గ్రామానికి చెందిన లెంకలపల్లి ఎల్లయ్య శివభక్తులు శివాలయానికి నంది గోదాం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కోడాటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పల్లెపాటి సంపత్‌రావు, కమిటీ సభ్యులు పోలుసాని సంపద రావు, కత్తుల సంపత్‌రావు, విద్యాసాగర్‌రావు, కోడాటి ఆలయ నిర్మాణ కర్త నడిపెల్లి రాజేశ్వరరావుతో పాటు చుట్టుపక్కల గ్రామ భక్తులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## 19న హైదరాబాద్‌లో చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి

**ప్రజాపక్షం / నర్సంపేట :** ఈనెల 19న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటన పోరాట యోధుడు చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ విజయవంతం చేయాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ పిలుపునిచ్చారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్ర పుల్లారెడ్డి భారత విప్లవోద్యమంలో చేసిన కృషి గొప్పదని, ఈ దేశ చరిత్రలో విప్లవోద్యమాన్ని బలోపేతం చేయటంలో చెరగని ముద్ర వేశారని అన్నారు. ఈ వ్యవస్థ మార్పు కోసం భారత విప్లవోద్యమాన్ని అభివృద్ధి చేయడానికి ప్రపంచంలో వివిధ దేశాల పోరాట చరిత్రలను అధ్యయనం చేసి, రచనలు చేసి ప్రతిఘటన పోరాట రూపశిల్పిగా,మార్క్సిస్టు, లెనినిస్టు సిద్ధాంతకర్తగా పేరు ప్రఖ్యాతలు పొందాదన్నారు. భారత దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయటానికి సి.పి రెడ్డి తన కాలమంతా కృషి చేశాడు. ఆయన ప్రబోధించిన లోతైన సిద్ధాంత అవగాహనను ఆయన సహసోపేతమైన ఆచరణ మనం నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమం పిడిఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, ఐ.ఎఫ్.టి.యు నర్సంపేట డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కుమార్, గొర్రె ప్రదీప్, ఐఎఫ్టియు డివిజన్ నాయకులు అశోక్, పివైఎల్ జిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకట స్వామి, సారంగపాణి, పాల్గొన్నారు.

## నిబద్ధతతో గ్రీవెన్స్ ఫిర్యాదు సమస్యలను పరిష్కరించండి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** నిబద్ధతతో గ్రీవెన్స్ ఫిర్యాదు సమస్యలను పరిష్కరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులకు చెందిన వినతులను స్వీకరించి పరిష్కారార్థ నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదులు విభాగాల వారిగా టౌన్ ప్లానింగ్ 33, ఇంజనీరింగ్ 29, రెవెన్యూ 06, హెల్త్, శానిటేషన్ 12, నీటి సరఫరా 06, మొత్తం 86 వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఎస్ఈ సత్యనారాయణ, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, సిహెచ్ఓ రమేష్, డిఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, పన్నుల అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి హాజరైన కాంగ్రెస్ నేతలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** అంగన్‌కాలనీలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుడు మందుల పరమాత్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డిలు పాల్గొని లబ్ధిదారునికి మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బక్కి అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, పార్టీ నాయకులు పెద్దకాసు మల్లయ్య, ఇదునూరి ప్రభాకర్, బండి ఐలయ్య,పాల్గొన్నారు.

# సోమేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసిన ఝాన్సిరెడ్డి

ప్రజాపక్షం/పాలకుర్తి: కార్తీకమాసం చివరి సోమవారం పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ లావుడ్య మంజుల భాస్కర్, పట్టణ అధ్యక్షుడు నాగయ్య, నాయకులు రమేష్, వెంకన్న, నాగరాజు, యాకాంతరావు, కృష్ణమూర్తి, అంజిరావు, భాస్కర్, మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్మింగ్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాపక్షం/పాలకుర్తి: ఇటీవల భూపాలపల్లిలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో నిర్వహించిన స్విమ్మింగ్ పోటీలలో మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన పూజారి శ్రీహర్షిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్విమ్మింగ్ పూల్ పోటీల బాధ్యులు తెలిపారు. హన్మకొండలో శ్రీచైతన్య పాఠశాలలో 8వ తరగతి చదువుతూ అండర్ 14 సంవత్సరాల కేటగిరిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి ఈనెల 17 నుంచి 19 వరకు పెద్దపల్లిలో జిల్లాలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన శ్రీహర్షిని పాఠశాల ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు, గ్రామస్థులు అభినందించారు.

# భూమి హక్కు పరీక్షలు చేసుకోవాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: భూమి ఉన్న ప్రతి రైతు ఏడాదికోసారి భూసార పరీక్షలు చేయిస్తున్నట్లుగానే, భూమి హక్కు పరీక్షలు చేయిస్తే భూమి ఉందా లేదా తెలుస్తుందని రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్ సూచించారు. సోమవారం మండలంలోని పాలకుర్తి, గూడూరు గ్రామాలలో లీప్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతు చట్టాలపై అవగాహన కలిగించేందుకు సాగు న్యాయ యాత్ర కార్యక్రమం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో భూమి సునీల్ మాట్లాడుతూ విత్తనాలు తీసుకునే ముందు రైతులు ఒకటికి రెండు సార్లు పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. రైతులు నకిలీ విత్తనాల వల్ల పంట నష్టం జరిగితే రోడ్డెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేయకుండా నేరుగా వినియోగదారుల ఫోరంను ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న, తహశిల్దార్ శ్రీధర్, ఏడీఏ పరుశురాం, వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ లావుడ్య మంజుల భాస్కర్, ఏవో కర్ణాకర్, ఏఈవోలు రాధిక, సువర్ణ పాల్గొన్నారు.

# పొగ మంచుకు పయాణికులు జాగ్రత్త

ప్రజాపక్షం/మంగపేట: మండలంలో ప్రస్తుతం చలికాలం వాతావరణంలో పొగ మంచు ఎక్కువగా ఉంటుంది కావున ప్రజలు తమ ప్రయాణాలను ఉదయం రాత్రి సమయంలో వాయిదా వేసుకోవాలని ఎస్ఐ టివిఆర్ సూరి అన్నారు వాతావరణంలో పెను మార్పులకు ఉదయం వరకు మంచుతో కప్పబడి ఉంటుంది ప్రయాణికులు సరైన వెల్తురు వచ్చిన తర్వాతనే ప్రయాణం చేయాలని రోడ్డుపైన వాహనాలను సరైన జాగ్రత్తలు లేకుండా నిలపరాదని మద్యం సేవించి వాహనం నడపకూడదు వాహ ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు పాటించి పోలీసు శాఖ వారికి ప్రజలు వాహనదారులు సహకరించవలసిందిగా కోరుతున్నాను.

# కేంద్ర ప్రభుత్వ విధానాలతో పత్తి రైతులకు తీవ్ర నష్టం




ప్రజాపక్షం/వరంగల్ : కేంద్ర ప్రభుత్వ విధానాలు, సిసిఐ షరతులతో పత్తి రైతులకు తీవ్రమైన నష్టం ఏర్పడుతున్నదని తక్షణమే పత్తి కొనుగోళ్ల సందర్భంగా పెట్టిన ఆంక్షలు ఎత్తివేసి సిసిఐ రైతుల పత్తి కొనుగోళ్లను జరపాలని ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. లేకపోతే సిసిఐ, మార్కెట్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) ఆధ్వర్యంలో వరంగల్లోని ఓంకార్ భవన్ లో జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పత్తి రైతులు ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షాలు దెబ్బతీసాయని, ఈ క్రమంలో ఎకరాకు 10 నుంచి 15 క్వింటాలు పండాల్సిన పత్తి కేవలం 5 క్వింటాల లోపే దిగుబడి వచ్చిందని ఇలాంటి స్థితిలో రైతులు పత్తిని మార్కెట్లో అమ్ముకుందామంటే కనీస మద్దతు ధర అమలు కాక దళార్లు క్వింటాకు రెండు వేల రూపాయల చొప్పున దోచుకుంటున్నారని, ఈ క్రమంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కేంద్రాలు కనీస మద్దతు ధర అమలు చేసి ఆదుకుంటాయని భావిస్తే అందుకు విరుద్ధంగా సిసిఐ అనేక షరతులు విధిస్తూ రైతుల పత్తి కొనకుండా కుంటి సాకులు చెబుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ క్రమంలో పత్తి మిల్లుల యజమానులు సైతం సిసిఐ విధానాలతో ఏకీభవించక కొనుగోలు జరపమని బంధు చేయడం రైతులను అగాధంలోకి నెట్టివేసినట్లు అవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఏఐకెఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి, ప్రజా సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు నర్ర ప్రతాప్, మంద రవి, మాలోత్ సాగర్, ముక్కెర రామస్వామి, అప్పనపురి నరసయ్య, ఐతం నాగేష్, గణిపాక ఓదెలు, కర్ర సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ రాజ్యసభ సభ్యునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



ప్రజాపక్షం/ఎల్కతుర్తి: బిఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో మాజీ రాజ్యసభ సభ్యులు వొడితల లక్ష్మీ కాంతారావు జన్మదినం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ఎల్కతుర్తి మండల నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, కెసిఆర్ కి వెన్నంటు ఉండి ఉద్యమాన్ని ముందుకు నడిపిన ముఖ్యనాయకుడిగా ప్రజల మనసులో నిలిచిపోయారని, నిండు నూరేళ్ల జీవించాలని, మండల పార్టీ పక్షాన మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, సుదర్శన్, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ , మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్, మాజీ మండల అధ్యక్షులు యేల్పూరి స్వామి, పో రెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షులు కడారి రాజు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్, యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత, ఎస్సి సెల్ అధ్యక్షులు సాతూరి శంకర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు మదార్, మండల కార్యదర్శి జూపాక జడ్సన్, సీనియర్ నాయకులు కుర్ర సాంబమూర్తి గౌడ్,వేముల సమ్మయ్య, రవీందర్రావు, సాతూరి చంద్రమౌళి, అల్లకొండ రాజు, అంబాల రాజ్ కుమార్, బొల్ల సీను, తదితరులు పాల్గొన్నారు.

# చేతిరాత పోటీల్లో విద్యార్థులు పాల్గొనాలి



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్: భారత తపాలా శాఖ థాయ్ ఆఖర్ అన్న థీమ్ తో లెటర్ టు మై రోల్ మోడల్ (నా ఆదర్శ వ్యక్తికి లేఖ) అనే అంశంపై నిర్వహిస్తున్న చేతి రాతలతో రాసే లేఖల పోటీలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ కోరారు. ముత్యాల లాంటి చేతిరాత విద్యార్థులకు ఒక వరం లాంటిదని, ఈ ఆధునిక యుగంలో ఇంటర్నెట్లు, సెల్ ఫోన్లు వచ్చాక చేతిరాతలతో రాసే లేఖలు కరువయ్యాయని అది దృష్టిలో పెట్టుకొని నిర్వహిస్తున్న ఈ పోటీలో 18 సంవత్సరాల లోపు పిల్లలు ఒక విభాగంగా 18 సంవత్సరాలు పైబడిన వారు రెండవ విభాగంగా ఉంటారని, తెలుగు ,ఇంగ్లీష్ ,హిందీ భాషలలో లేఖలు పోస్టల్ శాఖ వారి ఇన్లాండ్ లెటర్, ఎన్వలప్ కవర్లను మాత్రమే ఉపయోగించి రాయ వలసి ఉంటుందని, డిసెంబర్ 8 లేఖలు థాయ్ ఆఖర్, చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్, తెలంగాణ సర్కిల్ అన్న చిరునామకు పోస్ట్ చేయాలని, వచ్చే యేడాది జనవరి 23 న ఫలితాలను ప్రకటించి సర్కిల్ స్థాయిలో మొదటి బహుమతి 25 వేలు,ద్వితీయ బహుమతి 10 వేలు, తృతీయ బహుమతి 5 వేలుగా, జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి 50 వేలు, ద్వితీయ బహుమతి 25 వేలు, తృతీయ బహుమతి 10 వేలుగా అందించనున్నారని ఆయన తెలిపారు. పూర్తి వివరాల కోసం దగ్గరలో ఉన్న పోస్ట్ ఆఫీస్ లో కానీ మీ ఇంటికి వచ్చే పోస్ట్ మాన్ ను సంప్రదించవచ్చునని ఆయన పేర్కొన్నారు.

# 19న కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : భారత విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటన పోరాట రూపశిల్పి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతి సభ హైదరాబాదులోని సుందర విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ నాయకులు తెలిపారు.సోమవారం హనుమకొండలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చంద్ర పుల్లారెడ్డి 1942 క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో మద్రాసు ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతూ ఉద్యమంలో పాల్గొన్నారని,దేశానికి సంపూర్ణ స్వాతంత్రం రావాలంటే బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలోనే జాతీయోద్యమం నడపాలని భావించి నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో కూడా పాల్గొన్నారని తెలిపారు. నూతన ప్రజాస్వామిక విప్లవమే ఏకైక మార్గం అని భారత విప్లవోద్యమ నిర్మాణం కోసం గోదావరి నది పరివాహక ఫారెస్ట్ ప్రాంత జిల్లాలో ప్రతిఘటన నోద్యమాన్ని నిర్మించి పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ 1984 నవంబర్ 9న కలకత్తా నగరంలో మురులయ్యారని తెలిపారు. ఈ సమావేశంలో గ్రాచర్ల బాలరాజు, జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, దయాకర్, నాయకులు, బండి కోటేశ్వరరావు, మర్రి మహేష్, చరణ్, కరుణాకర్ ,అనిల్, సంపత్ పాల్గొన్నారు.

# కెప్టెన్ లక్ష్మీకాంతరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్‌పి చైర్మన్

ప్రజాపక్షం/ భీమదేవరపల్లి: మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీ కాంతరావు పుట్టినరోజు సందర్భంగా మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ హనుమకొండ లోని ఆయన స్వగృహంలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట మండల శాఖ అధ్యక్షులు మండల సురేందర్, మాజీ ఎంపీపీ సంఘ సంపత్, మాజీ మండల శాఖ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు శనిగరపు సదానందం పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్‌తో దెబ్బతినా రోడ్డుకు మరమ్మతులు

ప్రజాపక్షం/వేలేరు : ఇటీవలే మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలోని పలుగ్రామాలలోని రోడ్డులు డామేజ్ ఐన విషయం విధితమే ఐనప్పటికీ ఇట్టివిషయం స్టేషన్ ఘన్‌పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి దృష్టికి రాగా ఎంఎల్ఏ కడియం శ్రీహరి ప్రత్యేక చొరవతో వేలేరు మాజీఎంపిటిసి,మాజీకుడా డైరెక్టర్ బిల్ల యాదగిరి వేలేరు మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపం నుండి కొత్తకొండకు వెల్లే మార్గంలోని ఎల్లమ్మ వాగు రహదారి వరకు మొరం పోసి మరమ్మతులు చేయడం జరిగిందని బిల్ల యాదగిరి తెలిపారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీకి రామకృష్ణ విద్యాలయం విద్యార్థుల ఎంపిక

ప్రజాపక్షం/బచ్చన్నపేట: ఆదివారం స్టేషన్‌ఘనపూర్‌లో జరిగిన జనగామ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో జూనియర్ విభాగంలో మండల కేంద్రానికి చెందిన శ్రీరామకృష్ణ విద్యాలయానికి చెందిన నలుగురు విద్యార్థులు కటకం లక్ష్మి ప్రసన్న, ఇజ్జగిరి దీక్షిత, ఎండీ సమీర్, దాచేపల్లి సృజల్ డిసెంబర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల కరెస్పాండెంట్ కరికె ఊర్మిళ ప్రసాద్ బాబు, ప్రిన్సిపల్ నిమ్మ రాంరెడ్డి తెలిపారు. విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటీ పిన్న మౌనిక, ఉపాధ్యాయులు వేములవాడ భాస్కర్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎపిఎం

ప్రజాపక్షం/జఫర్‌గడ్: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జఫర్‌గడ్ ఏపీఎం కడారి కుమారస్వామి అన్నారు. సోమవారం మండలంలోని సాగరం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావాలంటే తప్పనిసరిగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ధాన్యాన్ని విక్రయించిన రెండు రోజులలో వారి ఖాతాలో ప్రభుత్వం డబ్బు వేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఏర్పాటుచేస్తున్న ఐకేపీ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇన్నారెడ్డి, నాయకులు బిక్షపతి, శ్రీనివాస్, రాజు, రమేష్, సీసీ పరుశరాములు, మహిళా సంఘం నాయకురాలు సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాపక్షం/జనగామ: వయోవృద్ధులకు తమకు అనుకూలంగా ఉండే వృద్ధ చట్టాలపై అవగాహన అవసరమని జిల్లా సంక్షేమ అధికారి కే కోదండరాములు అన్నారు. సోమవారం మహిళ శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో రుద్రమదేవి వృద్ధ ఆశ్రమం నందు వృద్ధ చట్టాలపై అవగాహన నిర్వయించారు.

ఈ సందర్భంగా కోదండరాములు మాట్లాడుతూ వృద్ధులకు సైతం చట్టాలు ఉన్నాయన్నారు. ఆ చట్టాలను తెలుసుకోవడం ద్వారా వారి జీవనానికి కావలసినవి చట్టం ద్వారా పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి సంక్షేమ కమిటీ సభ్యులు క్యాథరన్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సిద్ధి మల్లయ్య, మల్లారెడ్డి, రామస్వామి, రాజయ్య, బిక్షపతి, రామచంద్రం, సిడిపిఓ సత్యవతి, సూపర్ వైజర్లు స్వాతి, రాజు, వృద్ధ ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపిలో చేరికలు

**ప్రజాపక్షం/ములుగు:** బిజెపి ములుగు మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు నక్క రాజు సమక్షంలో సుమారు 50 మంది భారతీయ పార్టీలో సోమవారం చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరై మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. దేశంలో ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉందని, రానున్న రోజుల్లో తెలంగాణలో పార్టీ అధికారంలోకి రానుందని అన్నారు. పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నచ్చి అందరి దృష్టి బిజెపి వైపు ఉందని అన్నారు. బిజెపిలో చేరిన వారిలో నక్క రాజుతో పాటు మెదరి సింధూజ, ఏంపెల్లి శశిలత, ఎంపెల్లి సమ్మక్క, ఐత శారద, జన్ను స్వరూప, ప్రమీల, మారోజు లక్ష్మి, గజ్జి సరోజన, కోలేపాక కొమురమ్మ, ఇనుముల రాజు, పొరునందుల శ్రీను, ఎంపెల్లి మహేందర్, మరాఠి అరవింద్, తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ భూక్య జవహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కర్ణాకర్, మండల కార్యదర్శి వెల్పు గొండ రఘువీర్, మండల నాయకులు గంగుల రాజు, సిద్ధు, అట్ల రాజు, వినోద్, శ్రీతన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారనేత కుటుంబాన్ని పరామర్శ

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కేంద్రంలోని చెందిన ప్రముఖ వ్యాపారనేత్త కొండురి గణనాథం అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నూనవత్ రమేష్ నాయక్ కత్తి స్వామి ఎండి యాకుబ్ పాష చిట్టి వెంకన్న బుడిగే సతీష్ బీరం శ్రీపాల్‌రెడ్డి చంటి స్వామి వీరస్వామి శంకర్ యాకయ్య మండల మల్లేష్ మాదగిరి ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులుఆర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈకార్యక్రమంలో మాదయ్య సునిల్ సయ్యద్ వెంకన్న చిరబోయిన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల స్ఫూర్తితోనే ఉద్యమించాలి

**ప్రజాపక్షం/మరిపెడ:** కమ్యూనిస్టులతోనే ప్రజా సమస్యలు పరిష్కారం కమ్యూనిస్టు పార్టీ స్ఫూర్తితోనే ఉద్యమించాలి పీడిత ప్రజలకు అండగా ఎర్ర జెండా అని సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూధన్ అన్నారు. సోమవారం గుండెపుడి శాఖ సమావేశం బయ్య సురేష్ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను వీడనాడకుంటే రానున్న రోజులలో పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. పాలక పార్టీలు ఎన్నికల వరకే ప్రజలను వాడుకొని తర్వాత ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ నిరంతరం పోరాడుతుందన్నారు. బిజెపి దేశ సంపదను ఆదాని అంబానీలకు కట్టబెడుతూ సమాజంలో ఆర్థిక సమాన తలను మరింత పెంచుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గుండెపుడి ప్రధాన కార్యదర్శి బోడపట్ల రాజశేఖర్, శాఖ కార్యదర్శి షేక్ షరీఫ్, కందాల రమేష్, అల్లి శ్రీనివాస్ రెడ్డి, యామిని నారాయణ, వడ్లకొండ ఉప్పలయ్య, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రజలు సుదూర ప్రాంతాల నుండి ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన సమస్యల పరిష్కారానికై దరఖాస్తులు సమర్పిస్తున్నారని, అట్టి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారం కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించిన కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని దరఖాస్తులు స్వీకరించారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ప్రజలు అనేక రకాల సమస్యలను తెలియజేస్తున్న నేపథ్యంలో, స్వీకరించిన దరఖాస్తులు ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నామని తెలిపారు. తదుపరి ప్రజావాణి వరకు జీరో పెండింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి సోమవారం ప్రజావాణి అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించి, దరఖాస్తుల పరిష్కార స్థితిపై సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా, బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ పట్టా రద్దు చేసి పేదలకు పట్టాలు ఇవ్వాలి



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పేదలు వేసుకున్న గుడిసెలకు వెంటనే పట్టాలు జారీ చేయాలని పుల్యాల వసంత పేరుతో మంజూరైన అక్రమ పట్టాలను రద్దు చేయాలని సిపియం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిలి చిట్టిబాబు డిమాండ్ చేశారు సోమవారం గోవిందరావుపేట తహసీల్దార్ కార్యలయం ముందు సిపియం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సోమ మల్లారెడ్డి పొదిళ్ల చిట్టిబాబు మాట్లాడుతూ పసర సుందరయ్య నగర్ పరిధిలోని సర్వే నెం 109 ప్రభుత్వ భూమిలో ఐదేళ్లగా నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని తెలిపారు పుల్యాల కృష్ణారెడ్డి అనే లాయర్ తన భార్య పుల్యాల వసంత పేరుతో 40 ఎకరాలను అక్రమంగా పట్టా చేసుకున్నాడని తీవ్రస్థాయిలో విమర్శించారు ఈ భూమి పై వారికి ఎలాంటి హక్కులేదని ఎక్కడా సాగు చేయడం లేదని అధికారులు స్పష్టంగా పేర్కొన్నారు వారు గుర్తు చేశారు అలాగే పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు గతంలో ఐటిడిఏ పీఓ అప్పటి ఇన్‌చార్జి కలెక్టర్ కృష్ణా ఆదిత్య కూడా ఇది ప్రభుత్వ భూమే అని స్పష్టం చేస్తూ పుల్యాల వసంతకు హక్కులు లేవని నిర్ణయించిన విషయాన్ని వెల్లడించారు అదే విధంగా పట్టా పొందినట్టు ధృవీకరిస్తూ కృష్ణారెడ్డి వేసిన పిటిషన్‌ను కొట్టి వేసిందని వారు వివరించారు అయినా కూడా లాయర్ అనే బలం ఉపయోగించుకొని పేదలపై రైతులపై కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిరగబెడుతున్నారని ఆరోపించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ జోక్యం చేసుకొని అక్రమ పట్టాను రద్దు చేసి పేదలకు న్యాయం చేయాలని కోరారు లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు ఈ సందర్భంగా డిప్యూటి తాహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు గొంది రాజేష్ ,మురళి కడారి నాగరాజు, గుండు రామస్వామి,లెనిన్ కోటేశ్వరరావు రామకృష్ణ ఐలయ్య బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ ఎక్కిన ఇంటి పంచాయతీ

**ప్రజాపక్షం/గూడూరు:** ఓ ఇంటి పంచాయితీ ఏకంగా ఆ వ్యక్తి ని సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిసేలా చేసింది.వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం భూపతీపేట గ్రామం శివారు కోమటిపెల్లి తండాకు చెందిన ధరమ్‌సోత్ రవికుమార్ తన ఇంటికి బాట లేదని కొంతమంది కావాలని తన ఇంటి చుట్టూ కంచవేసి చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేశాడు దీంతో విషయం తెలుసుకున్న గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని బాధితుడికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ప్రమాదం తప్పింది అయితే గతంలో చాలాసార్లు పెద్ద మనుషులు మధ్య పంచాయతీ పెట్టి బాట కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా చివరికి పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగిన తనకు న్యాయం జరగలేదని రవికుమార్ విసుగుచెంది సోమవారం సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపినట్లు బాధితుడు రవికుమార్ తెలిపారు. అయితే ఎస్సై గిరిధర్‌రెడ్డిమాట్లాడుతూ తర్వలోనే పెద్దమనుషుల మధ్యలో మరోసారి మాట్లాడి బాధితుడికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో బాదితుడు కిందికి దిగాడు.

## అంధకారాన్ని తెంచే దీపాలు పుస్తకాలు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** అందాకారాన్ని తెంచి మనిషిలో జ్ఞానాన్ని నింపేది పుస్తకాలేనని, ఆధునిక దేవాలయాలు గ్రంథాలయాలు అని భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ కొనియాడారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లి లో కవి సమ్మేళన కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాలవేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇటీవల మరణించిన తెలంగాణ కవి అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూర్చాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అని, అంధకారమును తెంచే దీపాలు పుస్తకాలు అని, పుస్తక పఠనం ద్వారా జ్ఞాపక శక్తి పెరుగుతుందని, మేదో సంపత్తి పెరుగుతుందన్నారు.విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధపడేటువంటి యువకులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని వారి లక్ష్యాన్ని చేరుకోవాలని సిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ పీఏసీ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, ప్రముఖ న్యాయవాది చల్ల మధు, భూపాలపల్లి ప్రముఖ కవులు కవులు గడ్డం లక్ష్మణ్, కొలుగూరి సంజీవరావు, క్రాంతి కుమార్, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీలు ఆరోగ్యానికి మంచివి ఎంఇఒ పాదెం మేన

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో కస్తూరిబాయి గాంధీ బాలికల పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం మేర యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో సోమవారం బాలికలకు షటిల్ కమలపురం ఉన్నత పాఠశాల లో రన్నింగ్ షటిల్ తగ్గాఫ్ ఫర్ వార్ బాలికలకు గేమ్స్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ పాదెం మేనక మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసం తో పాటు క్రమ శిక్షణ ఆరోగ్యం పట్ల ఎన్నో ఉపయోగాలు ఉంటాయని విజేతలకు కప్ ట్రోఫి గోల్డ్ మెడల్ మెమో అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఏంఈఓ పాదెం మేనక వానవాసి కళ్యణ పరిషత్ రాష్ట్ర సహకార్యదర్శి ఠాగూర్ కేంద్ర సింగ్ వానవాసి ములుగు జిల్లా సంయోజక్ మేర యువ భారత్ ములుగు జిల్లా బ్లాక్ కోర్డినేటర్ పెండ్యాల దశరథం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ములుగు మెంబర్ ఇప్పలపెల్లి రమేష్ వానవాసి కళ్యణ పరిషత్ ములుగు జిల్లా క్రీడా ప్రముఖ్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రదానం

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గుర్రేవుల జడ్పిహెచ్ఎస్, ఎంపిపిఎస్ పాఠశాల విద్యార్థులకు యునైటెడ్ వే హైదరాబాద్ అనే ఎన్‌జిఓ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు షీల్డ్‌లు, గోల్డ్, సిల్వర్, బ్రాంచ్ మెడల్స్‌తో పాటు ప్రశంసా పత్రాలను ఆ సంస్థ ములుగు జిల్లా ప్రతినిధి టి రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు జమున, ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయురాలు వేణుగోపాల్, ఉపాధ్యాయులు శ్యాంసుందర్, పాపయ్య, కవిత, రమేష్, రవీందర్, ఏపిపిసి చైర్మన్ నర్సమ్మ, పిఅటి కుమార స్వామి, సిఆర్‌పి రమేష్, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిన్నారికి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో గుర్రేవుల గ్రామానికి చెందిన పరికి శైలజ నర్సింగరావు కుమార్తె వయస్సు 3 సంవత్సరాలు గత ఐదు రోజులుగా డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరంతో రక్త కణాలు తగ్గి హనుమకొండలోని అమృత పిల్లల హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నటువంటి విషయం తెలుసుకొని చిన్నారికి కన్నాయిగూడెం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఎండి అఫ్సర్ పాషా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాచారంతో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజా సూర్య స్పందించి చిన్నారి చికిత్స నిమిత్తం రూ.10వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గుర్రేవుల టౌన్ అధ్యక్షులు మంగళవారపు సత్యం, కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ మండల ప్రధాన కార్యదర్శి అంబాల సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పదవీబాధ్యతలు స్వీకరణ

**ప్రజాపక్షం/సంగెం :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్–II ఎంపికలో ఉత్తీర్ణులు అయి తాజాగా నియమితులైన కమటం హర్షిత్ నేడు సంగెం మండల పంచాయతీ అధికారి గా పదవీబాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా హర్షిత్ మాట్లాడుతూ, మండలంలోని పంచాయతీ అభివృద్ధి, గ్రామీణ మౌలిక వసతుల పురోగతి, శుభ్రత–స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. పంచాయతీ వ్యవస్థను పారదర్శకంగా, ప్రజలకు చేరువగా నిర్వహించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధికారులూ, సిబ్బందీ హర్షిత్ కూ అభినందనలు తెలుపుతూ, మండల అభివృద్ధి కార్యక్రమాల్లో కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లాలో ఆకర్షణీయమైన ప్రకటనలకు మోసపోకుండా, సైబర్ నేరగాళ్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే విజ్ఞప్తి చేశారు. ఇటీవల నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ యాప్‌లు, వెబ్‌సైట్లు, అలాగే ఐ పీ ఓ ఆఫర్ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలు అధికంగా నమోదవుతున్నాయని తెలిపారు. ప్రముఖ కంపెనీల పేరుతో నమ్మదగినట్లుగా కనిపించే నకిలీ వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లు రూపొందించడం వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్, ఇమెయిల్ వంటి వేదికల ద్వారా ఆకర్షణీయమైన లింకులు పంపడం జరుగుతుందన్నారు.తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు త్వరిత రిటర్న్స్ వంటి వాగ్దానాలతో పెట్టుబడిదారులను నమ్మబలికి మోసం చేస్తున్నారన్నారు. ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని,ఏవైనా అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే పోలీసులకు లేదా 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు.

# ప్రజావాణిలో లబ్ధిదారులకు ఉపకరణాలు అందజేత

### వేగంగా స్పందించిన జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య




**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సమీక్షించిన జిల్లా కలెక్టర్‌పి. ప్రావీణ్య ఆదేశాల మేరకు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అదికారిణి లలిత కుమారి వెంటనే చర్యలు చేపట్టి ముగ్గురు లబ్దిదారులకు అంసరమైన ఉపకరణాలను అందజేశారు. ప్రజలకు ప్రభుత్వం అందించే సేవలను దీర్ఘకాం వేచి చూడకుండా వేగంగా అందించడమే లక్ష్యంగా అధికార యంత్రంగం పనిచేస్తుందన్నారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి అభ్యర్థనను కేసు వారీగా పరిశీలించి సంబందిత శాఖలతో సమన్వయం చేసి అవసరానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం అత్యంత ప్రాధాన్యత ఉన్నదని జిల్లా సంక్షేమ శాఖ అదికారిణి తెలిపారు. తక్షణ స్పందన పై లబ్దిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా నశాముక్త భారత్ అభియాన్ జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతొంది దాని భాఘంగా తేది 18112025 మంగళవారం సంగారెడ్డి జిల్లాలోని అన్ని పాఠశాలలు కళాశాలల్లో say No to Drugs ప్రతిజ్ఞను చేపట్టినట్లు పేర్కొన్నారు. విద్యాసంస్థల ప్రధానోపాద్యాయులు ,ఉపాద్యాయులు, విద్యార్థులను మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచేలా మార్గనిర్దేశం చేయాలని ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం మత్తు రహిత సమాఖ్య నిర్మాణం కోసం జిల్లా పరిపాలన తీసుకుంటున్న చర్యలను ప్రజలు అభినందిస్తున్నారు.

# పద్ధతి మార్చుకోకుంటే తగిన గుణపాఠం తప్పదు

### పదవులు ఇచ్చి ప్రోత్సహించడం నేరమా?

### దమ్ముంటే... కవిత పార్టీ పెట్టాలని డిమాండ్

### ఎఫ్డీసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్ :** సిఎం రేవంత్‌రెడ్డి చేతిలో పావుగా మారిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు లక్ష్యంగా విమర్శలు చేయడం తగదని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గజ్వేల్‌లోని కెసిఆర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కవిత ఎంపిగా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ ఎమ్మెల్సీ పదవిని ఇచ్చి ప్రోత్సహించిన బిఆర్ఎస్‌ను విమర్శించడం సిగ్గుచేటని నిలదీశారు. కాంగ్రెస్, బిజెపిలకు లబ్ధి పొందేలా ఆరోపణలు చేస్తున్న కవిత పద్ధతి మార్చుకోకంటే పార్టీ శ్రేణులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కష్టకాలంలో ఉన్న పార్టీని కాపాడుకుంటూ శ్రేణులను కంటికి రెప్పలా చూసుకుంటున్న కెటిఆర్, హరీష్ రావులపై దుమ్మెత్తి పోయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అయితే ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్, బిజెపి పార్టీలకు బీ టింగా మారిందని, ఆ పార్టీల మెప్పు కోసమే ఆమె తపంనతా అని ఎద్దేవా చేశారు. ఉద్యమ నేత కేసీఆర్ కుటుంబం నుండి వచ్చిన కవితమ్మను తెలంగాణ ప్రజలు ఓర్చుంటుండగా, ఓపిక నశించకుండా మసలు కోవాలని హితవు పలికారు. పార్టీ ఆమెకు గౌరవప్రదమైన పదవులు ఇచ్చిందని, కానీ నేడు ఆమె చేస్తున్న రాజకీయాలను చూస్తున్న జనం అసహ్యాంచుకుంటున్నట్లు తెలిపారు. తిన్నింటి వాసాలు లెక్క పెట్టే విధంగా కవిత పద్ధతి ఉందని, దమ్ముంటే పార్టీ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి అక్రమాలు, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించాల్సింది పోయి వారి చేతుల్లో కీలు బొమ్మగా మారినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సొంత కుటుంబ సభ్యులను బజారుకీడుస్తున్న కవిత ఆరోపణలను ఆమె విజ్ఞతకే వదిలి వేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను కేసీఆర్ అమలు చేయగా, ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ప్రజాసంక్షేమాన్ని చేతులెత్తేసినట్లు వివరించారు.



# శివాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిదిలోని చైతన్య నగర్ లో గల శ్రీ మహాదేవుడి ఆలయాన్ని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకటేశం, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భూమి కోల్పోయిన రైతులకు ప్లాటు పంపిణీ చేయండి

### జిల్లా కలెక్టర్‌ను కలసిన టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి



**ప్రజాపక్షం/కొండాపూర్ :** కొండాపూర్ మండల పరిధిలోని తొగర్‌పల్లి అలియాబాద్ గ్రామాల శివారులో పరిశ్రమల ఏర్పాటులో భూమి కోల్పోయిన రైతులకు ప్లాట్లను పంపిణి చేయాలని ,అదే విధంగా అలియాబాద్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి ఇల్లు లేని నిరుపేదలకు పంపిణి చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యను టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, కలిశారు. నిర్మలా జగ్గారెడ్డి తోపాటు ఆత్మ కమిటీచైర్మేన్ వై ప్రభు, మాజీ ఎంపిటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి ఉన్నారు.

# వృద్ధులపట్ల గౌరవంగా ఉండాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర ఆదేశాల ప్రకారం సోమవారం రోజు గ్రేస్ వృద్ధాశ్రమాన్ని సంగారెడ్డి నందు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సంస్థ కార్యదర్శి బి.సౌజన్య తనిఖీ నిర్వహించారు.

ఈ తనిఖీలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య మాట్లాడుతూ వృద్ధుల పట్ల చిన్న చూపు చూడకుండా వాళ్ళ బాగోగులు చూసుకుంటూ వారిని గౌరవంగా చూడాలన్నారు. అదే విధంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాదికార సంస్థ కార్యాలయం సంగారెడ్డిని సంప్రదించాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య ,వృద్దులు గ్రేస్ వృద్దాశ్రమం అధికారులు పాల్గొన్నారు.

# అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎండిఆర్ ఫౌండేషన్

### అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించినవారు వృధ్వీరాజ్



**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** అనాథ శవానికి అంత్యక్రియలు ఎండిఆర్ ఫౌండేషన్ నిర్వహించారు.ఈ అంత్యక్రియలకు ఆర్థిక సహాయం వృధ్వీ రాజ్ అందించారు. అనాథగా చివరి ప్రయాణం కూడా ఒంటరిగా అయ్యే పరిస్థితిలో ఉన్న వ్యక్తికి తనే కుటుంబ సభ్యుడిలా మారి గౌరవప్రదాంగా అంత్యక్రియలు నిర్వహంచారు. ఎండీర్ పౌండేషన్ ప్రెసిడెంట్ మధు ముత్తంగి ఔటర్ రింగు రోడ్డు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని చనిపోయిన అతనికి సంబందించిన వారు ఎవరు రాకపోవడంతో అస్పత్రి నుండి స్వయంగా తీసుకెళ్లి అన్ని మానవత్వ పరమైన కర్మకాండలు చేసి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. సమాజంలో తమ పని తమ జీవితాలకేపరిమితమై పోయే ఈ రోజుల్లో ఇతరులు కోసం ఇలా ముందుకు వచ్చి చేయూత నిచ్చే మనుషులు చాలా అరుదు ఎండిర్ ఫౌండేషన్ చేసే సేవా భావం కరుణ, మానవత్వం ప్రతి ఒక్కరికి ప్రేరణ, ఇలాంటి సేవలు సమాజాన్ని మరింత మంచిదిగా మార్చుతాయని పలువురు అభిప్రాయపడ్డారు.



# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

### టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

**ప్రజాపక్షం/కొండాపూర్ :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు దాన్యాన్ని విక్రయించాలని టీజీఐఐసీ చైర్మేన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. మండల పరిధిలోని తేర్పోల్ గ్రామంలో సోమవారం వరి దాన్యం కొనుగోల కేంద్రాన్ని నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే దాన్యాన్ని విక్రయించాలని సరయైన తూకం తో పాటు ప్రభుత్వం రైతులకు రూ. 500 బోనస్ అందించడం ద్వారా రైతులకు లాభం చేకూరుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మేన వై ప్రభు , ఎంపిటీసీ నర్సింహారెడ్డి, కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ నర్సింలు, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రభుదాస్, సోసైటీ చైర్మెన్లు మాణిక్‌రెడ్డి, రాంరెడ్డి, డైరెక్టర్ రాజు సునీల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అశోక్, వినయ్, నాగేష్, మహేందర్,రైతులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు ఇస్తేనే కరెంట్ కాంట్రాక్టు పనులా?

### అధికారులను నిలదీస్తే పొంతనలేని సమాధానం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** తూప్రాన్ డివిజన్ పరిధిలో ఎవ్వరైనా సరే అడిగినన్ని పైసలు ఇచ్చిన కాంట్రాక్టర్లకే విధ్యుత్ అధికారులు కరెంట్ కాంట్రాక్టు పనులను అప్పగిస్తున్నారని పిల్లుట్ల గ్రామానికి చెందిన కరెంట్ కాంట్రాక్టర్ బబ్బురి వెంకటేశ్‌యాదవ్ అన్నారు. సోమవారం శివ్వంపేటలో వెంకటేశ్‌యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ లేని విధంగా నిబంధనలకు విరుద్దంగా తూప్రాన్ డివిజన్ పరిధిలో, శివ్వంపేట సెన్‌లో గతంలో కరెంట్ పనులు మంజూరు అయితే సంబంధిత కాంట్రాక్టర్లకు అధికారులు అప్పగించేవారని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం ఉన్న కరెంట్ అధికారులు నిబంధనలకు విరుద్దంగా ఎక్కువ సైలు ఎవ్వరందిస్తే సదరు కాంట్రాక్టర్‌కు ట్రాన్స్‌ఫార్మర్‌ల బిగింపు, స్తంబాల పనులను అప్పగిస్తున్నారని ఆయన ఆరోపించారు. పైసలు ఇవ్వని కాంట్రాక్టర్లకు ఎలాంటి కరెంట్ పనులు అప్పగించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్ల నుంచి పలు మండలంలో విద్యుత్ కాంట్రాక్ట్ పనులు చేస్తున్నామని, ప్రస్తుతం అధికారులు ఊర్లు పంచి ఇవ్వడమేంటని ఆయన ప్రశ్నించారు. పైసలిస్తేనే పనులిస్తారా అని తూప్రాన్ డివిజన్ పరిధిలోని అధికారులను నిలదీస్తే పొంతనలేని సమాధానం చెబుతున్నారని, పైసలు తీసుకొని కాంట్రాక్ట్ పనులు అప్పగిస్తున్న విషయాన్ని తూప్రాన్ డీఈఈ, ఏడీఈ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని, రెండు మూడు రోజులలో జిల్లా కలెక్టర్ దృష్టికి పైసల విషయం తీసుకెళ్లనున్నట్టు ఆయన తెలిపారు.



# పాస్టర్ల నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండల ఫాస్టర్ల నూతన కమిటీని సోమవారం దొంతి గ్రామంలో ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా కృపాచంద్రపాల్ నవాబ్‌పేట, ఉపాధ్యాక్షులుగా లాజర్ పోతులబొగుడ, జనరల్ సెక్రటరిగా కరుణాకర్ ఉసిరికపల్లిలు ఎంపికయ్యారు. జాయింట్ సెక్రటరిగా ఆనంద్ గుండ్లపల్లి, ట్రెజరర్‌గా సత్యం కొంతాన్‌పల్లి, ఎగ్జిక్యూటీవ్ బాడి మెంబర్స్‌గా మార్కు శివ్వంపేట, యేసయ్య కొత్తపేట, జెకర్య అల్లీపూర్, జోనాత అల్లీపూర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బి.తిమోతి, శిరోమణి, ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** హత్నూర మండలం కాసాల గ్రామ పంచాయతీ పరిధిలోని రాయఘడ్ చింతలలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ తాజా మాజీ ఎంపిటీసీ విజయలక్ష్మి వెంకటేశం గుప్త (కన్యస్వామి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి అయ్యప్ప స్వామి మహాపడి పూజ సోమవారం ఘనంగా నిర్వహించారు. పూజలో భాగంగా అయ్యప్ప స్వాములు అయ్యప్ప విగ్రహానిక రంగు రంగుల పూలతో ఆలంకరించి స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వామి అంజనేయులుతో పాటు నియోజక వర్గ పరిదిలోని అన్ని గ్రామాలకు చెందిన స్వాములు గురుస్వాములు ఈ మహాపడి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహాపడి పూజ కార్యక్రమంలో బాగాంగా స్వాములు అయ్యప్ప స్వామి పాటలు పాడుతూ నాట్యాలు చిందులు వేస్తూ స్వామి పూజను జరుపుకున్నారు. ఈ పూజ కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరారు.

## వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలి

### పస్రా ఎస్ఐ అచ్చు కమలాకర్

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండల పరిధిలో శీతాకాలం తీవ్రత ఉదయం రాత్రి వేళల్లో పొగ మంచు పేరుకు పోవడం వల్ల రహదారులపై ముందు ఉన్న వాహనాలు కనిపించకపోవడం వలన ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంది ఈ సమయంలో ప్రమాదాలు జరగకుండా అన్ని వాహనదారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పస్రా ఎస్ఐ కమలాకర్ సూచించారు ద్విచక్ర వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు స్పష్టమైన గాజు ఉన్న హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి హై బీమ్ వాడకండి లో బీమ్ లైట్లు మాత్రమే ఉపయోగించాలి వేగం తగ్గించి ముందున్న వాహనికి సురక్షిత దూరం పాటించాలి రిఫ్లెక్టివ్ జాకెట్లు స్టిక్కర్లు వాడుకోవాలి సడన్ బ్రేకులు వేయకుండా జాగ్రత్త పడాలి రోడ్డు తడిగా ఉంటే స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది టర్నింగ్ అయ్యే ముందు ఇండికేటర్ ఇవ్వాలి రాత్రి తెల్లవారుజామున ప్రయాణాలు చేయకుండి జాగ్రత్తలు తీసుకోవాలి ఈ సమయాల్లో పోగమంచు తీవ్రత ఎక్కువ గ్లౌవ్స్ తప్పనిసరిగా ధరించాలి చేతులు చల్లబడితే వాహర నియంత్రణ తగ్గుతుంది ఫోర్ వీలర్ డ్రైవర్లు తీసుకోవల్సిన జాగ్రత్తలు ఫాగ్ ల్యాంప్స్ లేదాలో బీమ్ లైట్లు మాత్రమే వాడాలి వేగం తగ్గించి నెమ్మదిగా నడపాలి ముందున్న వాహనానికి సాధారణ దూరం కంటే మూడు నాలుగు రెట్లు ఎక్కువ దూరం ఉంచాలి డిఫాగర్ ఉపయోగించాలి విండోలను కొద్దిగా ఓపెన్ చేసి ఫాగింగ్ నివారించాలి హాజర్డ్ లైట్లు విజిబిలిటీ తక్కువగా ఉన్నప్పుడు వాడాలి పొగమంయు లేదా కర్వ్ ప్రాంతాల్లో ఓవర్‌టేక్ చేయవద్దు లైన్ మార్కింగ్‌లు రోడ్ రిఫ్లెక్టర్లను గమనిస్తూ నడపాలి వైపర్స్ లైట్లు బ్రేకులు సరిగా పనిచేస్తున్నాయో లేదో ముందుగానే తనిఖీ చేసుకోవాలి సడన్ బ్రేకులు లేదా మలుపులు వద్ద వేగాన్ని నివారించాలి ముందుగానే ప్రయాణం ప్రారంభించండి తొందరపడొద్దు హెడ్లైట్లు శుభ్రంగా ఉంచండి రోడ్డు సూచనలు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించండి విజిబిలిటీ చాలా తక్కువగా ఉంటే సురక్షిత ప్రదేశంలో ఆగి వేచి ఉండండి ప్రజల భద్రతే మా లక్ష్యం అని శీతాకాలంలో రోడ్లపై వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పస్రా ఎస్ఐ సూచించారు.

## పుస్తకాల పఠనాన్ని అలవాటు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆద్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మేన్ అంజయ్య సారథ్యంలో సోమవారం క్విజ్ ,వ్యాస రచన పోటీలను సందడిగా నిర్వహించారు. గ్రంథాలయ శాస్త్రం పుస్తక పఠన ప్రాదాన్యం చదివే అలవాటు పెంపు ఉత్తమ చదువరి ప్రోత్సాహకం వంటి విషయలపై విద్యార్థులను ప్రొత్సహిస్తూ పోటీలు నిర్వహించడ ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ పి.ప్రావీణ్య ,సరస్వతీ దేవి ,జవాహర్‌లాల్ నెహ్రూ డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటాలకు పుష్పమాలలు అర్పించి అనంతరం గ్రాంథాలయ ప్రతిజ్ఞతో వారోత్సవాల ప్రారంభోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలమంలొ లబించే అన్ని రకాల పుస్తకాలను చిన్నారుల నుండి సీనియర్ సీటిజన్స్ వరకు అందరూ చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు. మద్రిత గంథాలతో పాటు డిజిటల్ గ్రంథాలయాలు ఆధునిక కాలంలో



అత్యంత ప్రాముఖ్యమని వాటిని అభివృద్ధి చేయడానికి యస్ఆర్‌నిధుల సహకారం అందించే దిశగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గ్రంథాలయం అందిస్తున్న సేవలు , పాఠకుల అవసరాలు అభివృద్ధి చేయవలసిన అంశాలపై వివరణాత్మకంగా గ్రంథాలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోటీల్లో పాల్గొన్న వివిధ విద్యాసంస్థల విద్యార్థులను అబినందించిన కలెక్ట్ పోటీ పరీక్షల పుస్తకాలు మాత్రమే కాకుండా నవలలు సాంసృతిక గ్రంథాలు ఆకాడమీ పబ్లికేషన్లు పత్రికలు తదితరాలను చదివే మంచి అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రశాంత్, శోభారాణి, వరలక్ష్మి , సావిత్రి కృష్ణ మూర్తి ,నాగరాజు, తదితరులతో పాటు అనేక మంది పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో ఉచిత మెగా వైద్య శిబిరం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. వరంగల్ కాకతీయ వైద్య కళాశాల, హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎల్కతుర్తి గ్రామ పంచాయతీ, మహిళా సమాఖ్య కార్యాలయాల ప్రాంగణంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రారంభించారు.మెగా వైద్య శిబిరంలో ఓపి నమోదు, హెల్ప్ డెస్క్, ల్యాబ్, ప్రాథమిక పరీక్షల కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. జనరల్ ఫిజీషియన్ విభాగాలతోపాటు ఎముకలు, శస్త్ర చికిత్స, పిల్లలు, చెవి ముక్కు గొంతు, చర్మవ్యాధి, ఛాతీ, కంటి, స్త్రీ వైద్య నిపుణులు వైద్య సేవలను అందిస్తుండగా కలెక్టర్ సందర్శించి ఆయా విభాగాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ కౌంటర్ ను కలెక్టర్



సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు.కాకతీయ వైద్య కళాశాలకు చెందిన పది విభాగాలు, ఎంజీఎం ఆసుపత్రి నుండి స్పెషలిస్ట్ వైద్యులు ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కేఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య, ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిశ్చంద్రారెడ్డి, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీపీ విజయ్ కుమార్, ఏఎంసి ఛైర్మన్ సంతాజీ, సీఐ రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పాలంపేట...పేరు గొప్ప ఊరు దిబ్బ

### మురికి కాలువల ద్వారానే తాగునీటి సరఫరా

### లక్షల కొద్ది ఆదాయం అభివృద్ధిలో శూన్యం

### రోగాల బారిన పడుతున్న పాలంపేట గ్రామ ప్రజలు

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుంది పాలంపేట గ్రామ ప్రజల పరిస్థితి. ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన పాలంపేట గ్రామంలో రామప్ప దేవాలయం ఉన్నప్పటికీ అభివృద్ధికి ఏమాత్రం నోచుకోవడం లేదు. ఏ వాడ వీధి చూసిన మురికి కాలువలు చెత్తాచెదారంతో నిండి ఉంటుంది. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అసంపూర్తిగా ఉంటుంది. గ్రామంలోని ప్రధాన రహదారి వెంట రెండు వైపులా మురికి కాలువలే దర్శనమిస్తాయి, అంతేకాకుండా అందులోనే మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా గ్రామ ప్రజలకు త్రాగు నీరు సరఫరా అవుతుంది. సంవత్సరాల తరబడి అధికారులకు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కోట్ల రూపాయలతో నూతన పైపులను వేసామని చెబుతున్నప్పటికీ 30 సంవత్సరాల క్రితం వేసిన పాత పైప్ లైన్ ద్వారానే త్రాగునీరు సరఫరా అవుతుంది. అందులో అడుగడుగున లీకేజీలతో రోడ్ల వెంట మురికి కూపాలు బురదమయంగా మారి దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో గ్రామ ప్రజలు దోమల ఈగలతో రోగాల బారిన పడుతున్నారు. అధికారులు తూతూ మంత్రంగా, నామమాత్రంగా లీకేజీలు చేసినట్లు చూపించి బిల్లులు తీసుకుం



టున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. అంతేకాకుండా పాలంపేట పాఠశాల ఆవరణలో రెండు సంవత్సరాల క్రితం నిర్మించిన వాటర్ ట్యాంక్ సైతం లీకేజీలతో త్రాగునీరు వృధాగా పోతున్నాయి. పైప్ లైన్ లీకేజీ మురికి నీళ్లలో పైపులైన తో సహా నల్లాలు విప్పి వాల్వ్ సైతం మునిగిపోయాయి, అంటే పైప్ లైన్ వ్యవస్థ ఎంత అధ్వానంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చొరవచూపి పైప్ లైన్ మరమ్మత్తులు లేదా నూతన పైపులై వేయకపోతే ఆందోళన చేపడతామని పాలంపేట గ్రామస్తులు తెలిపారు

## కులగణన రెమ్యూనరేషన్ చెల్లించండి

### టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్

**ప్రజాపక్షం/గూడూరు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనలో సర్వే విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు డబ్బులను చెల్లించాలంటూ టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు మండలంలోని నాయకపల్లి తీగలవేణి అపరాజుపల్లి దుబ్బగూడెం దామరవంచ బోద్దుగోండ బ్రాహ్మణపల్లి కేజీబీపి పాఠశాలల్లోని జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగనన సర్వే విధులు పాల్గోన్న సూపర్వైజర్లకు 12 వేల రూపాయలు ఎన్యుమరేటర్లకు పదివేల రూపాయల చెప్పున చెల్లించాల్సిన డబ్బులను ఏడాది దాటిన చెల్లించడం లేదని జిల్లా అధికారులకు ఎన్నిసార్లు విషయం చెప్పిన ఫలితం లేదని అయన అన్నారు. దీంతో పోరాటానికి ఉపాధ్యాయులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండి 2011 కంటే ముందు అపాయింట్మెంట్ ఉన్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం పెండింగిలో ఉన్న ఐదు డిఏలను మంజూరు చేయాలని సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పెండింగ్లో ఉన్న బిల్లులన్నిటిని క్లియర్ చే ఆయన అన్నారు ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి రమేష్ మండల బాధ్యలు రమేష్ బత్తుల శ్రీనువాస్ గాదం స్వామి నాథన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు బాకీ ఉన్న బొనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి

### బిఆర్‌ఎస్ రూరల్ మండల కమిటీ డిమాండ్

**ప్రజాపక్షం/నర్సంపేట :** రైతులకు బాకీ ఉన్న బొనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని మండల ఇన్చార్జి నామాల సత్యనారాయణ , మండల కన్వీనర్ కొమళ్ల గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. నర్సంపేట రూరల్ మండల బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత సిజన్ లో ప్రభుత్వం కొనుగోలు చేసిన వరి కి ఇంకా బోనస్ ఇవ్వకుండా రైతులకు మోసం చేస్తున్నారని వెంటనే రైతులకు బాకీ ఉన్న బోనస్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు ప్రభుత్వం బోనస్ ఇస్తాం అంటె నమ్మి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు విక్రయించారని, రైతుల నమ్మకాన్ని వమ్ము చేయకుండ బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మోతే జై పాల్ రెడ్డి, ఈర్ల నర్సింహరములు, కట్ల సుదర్శన్ రెడ్డి, మాచిక నర్సయ్య, తాళ్ళపెల్లి రాం ప్రసాద్, బండారి రమేష్, మోటురీ రవి, కోడారీ రవి, కాడారీ కుమారస్వామి, అల్లి రవి, దూడల ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

## పొగమంచు ప్రయాణం పట్ల అప్రమత్తంగా ఉండాలి

### కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం :** వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగడంతో వీలైనంత వరకు మండల ప్రజలు ప్రయాణాలు చేయవద్దని, అత్యసర సమయాల్లో ప్రయాణం చేస్తే అప్రమత్తంగా ఉండాలని కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్ మండల ప్రజలకు సూచించారు. వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగడం కారణంగా గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాలు నేపథ్యంలో రాత్రి, తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదాచారులను గుర్తించడం, వీక్షించే సామర్థ్యం తక్కువగా ఉంటుంది. ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నందున, ప్రజలు అత్యవసరమైతే తప్పా ఈ సమయాల్లో ప్రయాణాలను మానుకోవాలని ఎస్ఐ వెంకటేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే పొగమంచు ఎక్కువగా ఉండే సమయంలో వాహనాలు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తూ వాహనాలను వేగంగా నడపొద్దని, వాహనదారులు శ్రద్ధతో, నిదానంగా ప్రయాణించాలని, తక్కువ వీక్షించే సామర్థ్యం కారణంగా ఇతర వాహనాలు, పాదాచారులు, మలుపులు, రోడ్డు విభాగాలు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, హెడ్‌లైట్లను బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లను వాడాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడవద్దని, పోలీసుల సూచనలతో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనదారులు వారి గమ్య స్థానాలకు క్షేమంగా చేరుకోవడమే లక్ష్యమని కన్నాయిగూడెం ఎస్సై వెంకటేష్ వెల్లడించారు.